

**ఘనంగా ఇంద్రారెడ్డి జయంతి**

ఆరుట్ల గ్రామంలో స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్, శ్రీశైలం, లక్ష్మణ్, పాండు, శ్రీశైలం, భీమయ్య, నర్సింహ పాల్గొన్నారు. –మంచాల, అక్టోబర్ 4

## తలకొండపల్లి ఎస్ఐగా శ్రీను



తలకొండపల్లి, అక్టోబర్ 4 : తలకొండపల్లి ఎస్ఐగా శ్రీను బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన వెంకటేశ్‌యాదవ్ సస్పెండ్ కాగా.. దాదాపు నెలరోజులకు పైగా ఏఎస్ఐ సీతారాంరెడ్డి ఇన్‌చార్జి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. మాదాపూర్ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీను బదిలీపై తలకొండపల్లి మండలానికి వచ్చారు. పలువురు ఎస్ఐని సన్మానించారు.

### రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆదిబట్ల, అక్టోబర్ 4: మోటర్ సైకిల్ ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఆదిబట్ల ఠాణా పరిధిలోని బ్రహ్మణపల్లి గేటు సమీపంలో జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య కథనం ప్రకారం.. ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బైక్ ఆ వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారమందుకున్న పోలీసులు అక్కడికెళ్లి క్షతగాత్రుడిని ఉస్మానియా దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా ఆ వ్యక్తి కొన్ని రోజులుగా తుర్కయాంజాల్, బ్రహ్మణపల్లి ప్రాంతాల్లో మద్యం తాగి తిరిగేవాడని పోలీసుల విచారణలో తేలింది. మృతుడి వయస్సు 35 ఉంటుందని ఆచూకీ తెలిసిన వారు 8712662382 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### ప్రొసీడింగ్ కాపీ అందజేత

కడ్తాల్, అక్టోబర్ 4: మండలంలోని కొండ్రిగానిబోడు గ్రామ పంచాయతీలోని పెద్దారెడ్డి చెరువుతండాలో జడ్పీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని సర్పంచ్ సేవ్యాబాయిజీకి జడ్పీటీసీ దశరథ్‌నాయక్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్ శ్రీనూనాయక్, రాజూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా సుధాకర్


కొత్తూరు, అక్టోబర్ 4: బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా నందిగామ సుధాకర్‌ను నియమిస్తూ మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విస్తరణకు కృషి చేస్తానని సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, రైతుబంధు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ, జైపాల్, దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

### వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ఆమనగల్లు, అక్టోబర్ 4: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ అనంతరెడ్డి అన్నారు. చింతలపల్లిలో బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అర్జున్‌రావు ఆయుష్‌చక్ర సంచార వైద్యశాల ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలతో పాటు ఉచితంగా మందులను అందించినట్లు తెలిపారు. అంతకుముందు గ్రామంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, నాయకులు విజేందర్, కుమార్, నరేందర్, బాలరాజు, జంగయ్య, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, యాదయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చొరవతో ప్రగతి పరుగులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 4: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చొరవతో పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కృష్ణారెడ్డి అన్నారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న పెద్దఅంబర్‌పేట– పసుమాముల ట్రంక్ లైన్ పనులకు రూ. 6 కోట్లు మంజూరు కాగా ఆ పనులకు గురువారం కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ పనులు పూర్తైతే స్థానికులకు ఇబ్బందులు తీరుతాయన్నారు. నిధుల కేటాయింపులో మున్సిపాలిటీకి ప్రాధాన్యం ఇవ్వడంపై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




### దోమల మందు పిచికారీ

తుర్కయాంజాల్, అక్టోబర్ 4: మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో దోమలు వ్యాపించకుండా మురుగు కాలువల్లో మందును పిచికారీ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 12, 20 వార్డుల్లో దోమల వ్యాప్తిని నివారించేందుకు మురుగు కాలువల్లో మందును పిచికారీ చేయించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు విజయానంద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# అల్లరి
ALLARI

### చెప్పుకోండి



1. కొలతలను ప్రవేశపెట్టింది ఎవరు?
2. దేశంలో అత్యధిక జాతీయ పార్కులు (9) ఉన్న రాష్ట్రం?
3. కాలేయం స్రవించే రసం పేరు ఏమిటి?


### పదసృష్టి



**కింది** పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everyone

Ex : One



**విజయం** కలిగిందని విర్రవీగకు. అపజయం కలిగిందని నిరాశపడకు. విజయమే అంతం కాదు. అపజయమే తుదిమెట్టు కాదు.

• స్వామి వివేకానంద

## కృషితో నాస్తి దుర్భిక్షం

కథ


**సిరిమల్లిపేట** గ్రామంలో సిరపయ్య అనే శ్రామికుడు ఉండేవాడు. ఆ ఊరివారి బట్టలన్నీ తానే ఉతికేవాడు. అతని కొడుకు రాములు. ఆ ఊరి బడిలోనే ఐదో తరగతి చదివేవాడు. రాములు ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి బట్టలు తెచ్చేవాడు. ఒకరోజు ఆ ఊరిపెద్ద.. ''ఒరేయ్ రాములు! ఇక నువ్వు చదువు మానేసి, మీ నాన్నకు సహాయం చేయరా! బట్టలుతికి బతకరా!'' అని సలహా ఇచ్చాడు. దానికి రాములు.. ''లేదు దొరా! నేను ఇంకా చదివి కలెక్టర్ అవుతా!'' అన్నాడు. అది విన్న ఊరిపెద్ద నవ్వి.. ''మరి నీ చదువుకోసం పైసలు ఎక్కడి నుంచి వస్తాయిరా!?'' అని రెట్టించి అడిగాడు. ''బట్టలు ఉతుకుతూ.. దొరికిన పని చేసుకుంటూ సదువుకుంట దొరా!'' అని సమాధానం చెప్పాడు రాములు. ఆ పల్లెటూరి పిల్లగాడు.. పశువులు మేపాడు. బట్టలు ఉతికాడు. కష్టపడి సంపాదించిన డబ్బుతో పుస్తకాలు



కొనుక్కొని బుద్ధిగా చదువుకున్నాడు. ''ఈ చదువులు మనకు వద్దురా! కులవృత్తి చేసుకోరా!'' అని తండ్రి ఒత్తిడి తెచ్చాడు. కొడుకు తన మాట వినడంలేదని ఊరిపెద్దకు ఫిర్యాదు కూడా చేశాడు. ఊరిపెద్ద రాములును పిలిపించి.. ''కాళ్లు ఇరగ్గొడతా! సదువు లేదు. గిదువు లేదు.. బట్టలు ఉతికి బతుకు!' అని హెచ్చరించాడు. దాంతో.. ఊళ్లో ఉంటే చదువుకోవడం సాధ్యం కాదని ఇంటినుంచి పారిపోయాడు రాములు. హాస్టల్లో చేరి.. మంచి మార్కులతో పది పాసయ్యాడు. ఇంటర్మీడియట్‌లో జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించాడు. ట్యూషన్లు చెబుతూ.. ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. ఆ తర్వాత అధ్యాపకులు, కలెక్టర్ చొరవతో అమెరికాలోని యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. అక్కడి యాజమాన్యం రాములు ప్రతిభను చూసి.. అధ్యాపకునిగా నియమించింది. మూడేళ్లకే అత్యంత ప్రతిభావంతుడైన అధ్యాపకుడిగా పురస్కారం దక్కించుకున్నాడు రాములు. శ్వేతసౌధంలో.. అమెరికా అధ్యక్షుడి చేతులమీదుగా పురస్కారం అందుకున్నాడు. అందుకే పిల్లలూ.. 'కృషితో నాస్తి దుర్భిక్షం!' అంటారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు.

• బల్ల కృష్ణవేణి

### ఆ పదమేంటి?



ఇచ్చిన అక్షరాలను సరిచేసి సరైన పదాన్ని కనుక్కోండి.


N C O R


### జవాబులు

చెప్పుకోండి : 1. లార్డ్ కెల్విన్, 2. మధ్యప్రదేశ్, 3. పైత్య రసం
ఆ పదమేంటి? : CORN

### తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో గుర్తించండి.







ఎస్. లాస్య



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com